433) బౌళి

ప॥ కరుణానిధివిగాన కాచితేనేమోకాని । సరికి బేసికి నిన్ను అరయ జోటున్నదా ॥

**********************************************************************



**********************************************************************

చ॥ కాయములోపలినున్ను గని మని కొలువక । ఆయపుగర్మమె బ్రహ్మ మని వుంటిని ।
చీయనినాచేతకు నేసిగ్గుపడుండుటగాక । ఆయమేమైనా నిన్ను నడుగ జోటున్నదా ॥

చ॥ సకలచైతన్యుడవై సరి నాలో నుండగాను । వికటపువిషయాలవెంట బారితి ।
వొకరు రక్షించగా నేనొకరిపాలైననాకు । తుకతుకలేకాక దూరగ చోటున్నదా ॥

చ॥ పట్టి శ్రీవేంకటగిరి బ్రత్యక్షమై యుండగాను । ఇట్టు నట్టు వైకుంఠ మేల కోరేను ।
దిట్టనై నానేరమి నే తెలిసి నవ్వుట యింతే । ఇట్టె చిత్తము గాక యెంచగ జోటున్నదా ॥